క్లుప్తంగా

అలరించిన కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం సంగీత సాహిత్య సుధావాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. 'దీపావళి పండుగ' అంశంపై పలువురు కవితాగానం చేశారు కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్, కవులు, రచయితలు మలయశ్రీ, దక్షిణమూర్తి, రాజేశం, పట్వర్ధన్, సంతోష్, సుబ్బాయమ్మ, అర్పిత తదితరులు పాల్గొన్నారు.

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కన్వీనర్ ఎన్నిక

కోటపల్లి: మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కన్వీనర్ ఎన్నికను ఆదివారం చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ విష్ణుమాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మాదిగ స్టూడెంట్ కన్వీనర్‌గా మండలానికి చెందిన అంబలా రవితేజ, కో కన్వీనర్‌గా విష్ణులను నియమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జీ గుండా థామస్, నాయకులు తుంగరమేశ్, రవీందర్, వెంకన్న పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

లక్సెట్టిపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్టు ఫ్యాకల్టీకి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికశాస్త్రం బోధించుటకు పోస్టు ఖాళీగా ఉందని అభ్యర్థులు 55శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉండాలని సెట్, నెట్ ఉన్నవారికి అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 7వ తేదీన కళాశాలలో సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ప్రమాదకరంగా మ్యాన్ హోల్



రామునిచెరువు ఎంట్రన్స్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మంచిర్యాలటౌన్: పట్టణంలోని రాముని చెరువు ఎంట్రన్స్ ఆర్చి ముందు ప్రమాదకరంగా మ్యాన్ హోల్ ఉంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో వందలాది మంది రామునిచెరువు కట్టపై వాకింగ్ కోసం వస్తుండగా, మ్యాన్‌హోల్‌ను గమనించకుండా వెళ్తే అందులో పడే ప్రమాదం ఉందని, దానిని సరిచేయాలని రామునిచెరువు వాకర్ సభ్యులు కోరుతున్నారు.

సన్మానం



సన్మానిస్తున్న సేవా సంఘం నాయకులు

పాతమంచిర్యాల: వాడబలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న బోడెంకి మహేష్ బీసీ సంఘాల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో మహేష్‌ను పూలమాలలు శాలువాలతో వాడబలిజ సేవా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కుల సంఘాల, బీసీల సమస్యల కోసం పోరాటం చేస్తున్న మహేష్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లయ్య, రాష్ట్రకమిటీ సభ్యులు గారె శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాగవత సప్తాహం ముగింపు



కన్నెపల్లిలో భాగవత గ్రంథాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

భీమిని: మానవుడు జ్ఞానాన్ని సంపాదించడంపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించాలని బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణశర్మ అన్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలో ఆదివారం భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఏడు రోజులుగా భాగవత శ్లోకాలను వివరించారు. ఈ సప్తహ కార్యక్రమం గత నెల 28న ప్రారంభమై ఈ నెల 5న ముగియడంతో భాగవత్ గ్రంథాలు మహిళల కోలాటల మధ్య ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ వేంకటేశ్వర కల్యాణం నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు కరువు

- ప్రమాదాల బారిన పడుతున్న పశువులు
- నష్టపోతున్న అన్నదాతలు
- పట్టించుకోని అధికారులు



దరోగపల్లిలో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



కొండపల్లిలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతిచెందిన ఆవు (ఫైల్)

పెంచికల్‌పేట్: గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచెలు లేక ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మండలంలో 12 గ్రామ పంచాయతీలు ఉండగా ఆయా పంచాయతీల్లో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణగా కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో గతంలో ప్రమాదాలు జరిగి పశువులు మృతి చెందాయి. ఆయా గ్రామాల్లో చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారు లేరని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో..

మండలంలో గత ఏడాది కాలంగా పోతెపల్లి, కొండపల్లి, పెంచికల్‌పేట్ గ్రామాల్లో ఎనిమిది పశువులు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. పోతెపల్లి గ్రామంలో ఆకిరెడ్డి వెంకటేశ్‌కు చెందిన ఎద్దు, కొండపల్లి గ్రామంలో బొల్ల బోయిన శ్రీదేవికి చెందిన ఆవు, పెంచికల్‌పేట్‌లో చప్పిడే మధుకర్, దాసరి శంకర్, సామెర రాములుకు చెందిన పశువులు ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద మేతకు వెళ్లి కరెంట్ షాక్‌తో మృతి చెందాయి.

ఆయా గ్రామాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణ చర్యలు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. వేలాది రూపాయల విలువ చేసే పశువులు చనిపోతున్నా అధికారులు రక్షణ చర్యలను చేపట్టడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి



గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవసాయ విద్యుత్ లైన్లు చేతికి అందే ఎత్తులో ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రమాదాల్లో పదుల సంఖ్యలో పశువులు ప్రమాదాల్లో మృతి చెందాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ తీగలు సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

– శ్రీనివాస్, రైతు, పెంచికల్‌పేట్

'బీఆర్ఎస్‌తో పేదల జీవితాల్లో వెలుగులు'

ఆసిఫాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని ఆసిఫాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం గంగపుత్ర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, కోవ లక్ష్మి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండా పండుగ వేడుకల్లో కోవ లక్ష్మి

జిల్లా కేంద్రంలోని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసిన గౌస్ ఏ పాక్ జెండాల వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ (జెండా పండుగ) వేడుకల్లో కోవ లక్ష్మి తన తనయుడు సాయితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం నాయకులతో కలిసి కోవ లక్ష్మి ప్రార్థనలు చేశారు.

రెబ్బెనలో..

రెబ్బెన: బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ సౌందర్య, జెడ్పీటీసీ సంతోష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మికి మద్దతుగా ఆది వారం మండలంలోని పుంజుమేరగూడ, నక్కలగూ డ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గోలేటిలో సర్పంచ్ పోటు సుమలత, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావులు కార్మిక వాడల్లో ప్రచారం చేశారు. నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన గంగపుత్రులతో కోవ లక్ష్మి



భక్తిగీతాలకు నృత్యం చేస్తున్న భక్తులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ గుట్టపై వెలిసిన దుర్గామాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు సంతోష్ శర్మ బృందం చండీ హోమం చేశారు. ఈ సందర్భంగా అదేల్లి పొచ్చమ్మ ఆలయం నుంచి దుర్గామాత ఆలయం వరకు మహిళలు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు దుర్గాదేవి నాటికను ప్రదర్శించారు.



బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు



హోమంలో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో పూజలు

కౌటాల: మండల కేంద్రంలోని శ్రీ కేతేశ్వర స్వామి -కంకలమ్మ దేవి ఆలయ ఆవరణలోని శ్రీ ఎర్ర పోచమ్మ దేవికి భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కంకలమ్మ జాతర నిర్వహణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణపై చర్చించారు. జాతర కరపత్రాలు, గోడప్రతులు విడుదల చేశారు.

అవినీతి నిరోధక, మతోన్మాద పార్టీలను ఓడించాలి

బెల్లంపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి నిరోధక, మతోన్మాద పార్టీలను చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ఇఫ్టూ కార్యాలయంలో ఆదివారం నిర్వహి ంచిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాల్జేసిందని, ప్రజా ధనాన్నీ దు ర్వినియోగం చేసిందని విమర్శించారు. రూ.లక్ష కోట్లు దిగమింగారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను పోరాటాలతో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎండీ చాంద్‌పాషా, శ్రీనివాస్, మనోహర్, చంద్రన్న, రాజక్క, కృష్ణవేణి పాల్గొన్నారు.

నవ శకానికి నాంది పలుకుతాం

- నూతన ఓటర్లలో ఉత్సాహం
- అభివృద్ధి చేసే నాయకుడికే ఓటు
- ఓటుహక్కు వినియోగంపై అమితాసక్తి
- 3వేలకు పైగా పెరిగిన నూతన ఓటర్లు

జంగ్ తెలంగాణ

కెరమెరి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. మంచి ప్రభుత్వాన్ని, నాయకుడిని ఎన్నుకుంటేనే సుపరిపాలన సాధ్యమవుతుంది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ఆశించిన ఫలితం దక్కుతుంది. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కు పొందాలని ప్రభుత్వ యంత్రాంగం చైతన్య కార్యక్రమాలు చేపట్టింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఆసక్తితో కొత్త ఓటర్లు ఉన్నారు. మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉండగా, 29 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండలంలోని మొత్తం ఓటర్లు 23,196 ఉండగా, 18 ఏళ్లు నిండి నూతనంగా ఓటు హక్కు కలిగిన యువకులు 3086 మంది ఉన్నారు. వారిలో బాలురు 1302, బాలికలు 1784 మంది ఉన్నారు. పార్టీలతో, డబ్బుతో సంబంధం లేకుండా అభివృద్ధి చేసే నాయకుడికే తమ ఓటు వేస్తామని కొత్త ఓటర్లు పేర్కొంటున్నారు.



నూతనంగా ఓటుహక్కు పొందిన యువకులు

ఓటు అమ్ముకోవద్దు



ఓటును నోటుకు అమ్ముకోవద్దు. ప్రలోభాలకు లోనై ఓటు వేస్తే ఆ తర్వాత ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే అధికారం కోల్పోతాం. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే వారిని గుర్తించి మద్దతిస్తా. ప్రజల్లో ఉండే నాయకుడు కావాలి.

– ఆదే ఈశ్వర్, హన్మాన్‌వాడ

అభివృద్ధి చేసేవారికే ఓటు



అభివృద్ధి చేసేవారికి ఓటు వేస్తాను. ఇప్పటికి అనేక గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఎందరో నాయకులు అధికారంలోకి వచ్చినా చేస్తాం, చూస్తాంతోనే సరిపెడుతున్నారు. ఈసారి మార్పు రావాలి. అనుకున్న అభివృద్ధి జరగాలి.

– మహండోరే కిరణ్, శివాలయం వీధి

నాణ్యమైన విద్య, వైద్యం కావాలి



నాణ్యమైన విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టే వారికే ప్రాధాన్యం ఇస్తా. రాజకీయ నాయకులంతా స్వార్థపూరితంగా మారిపోతున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేసే వారిని ఎన్నుకుంటే సమాజంలో మార్పులొస్తాయి.

– ఎస్.ఆకాంక్ష, కెరమెరి

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



దహెగాం: ప్రచారం చేస్తున్న కోనేరు వంశీ



కాగజ్‌నగర్‌టౌన్: ప్రచారంలో ఎమ్మెల్యే కోనప్ప

పెంచికల్‌పేట్: మండలంలోని మురళీగూడ, జిల్లెడ గ్రామాల్లో సిర్పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పకు మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని మారుమూల గ్రామాలు మొట్లగూడ, రాంపూర్, రావులపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం కోనేరు ట్రస్టు అధ్యక్షుడు కోనేరు వంశీ ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ రామారావు, సంతోష్‌గౌడ్, చౌదరి సురేశ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ప్రధాన మార్కెట్‌తో పాటు వారసంత మార్కెట్‌లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆయన సతీమణి కోనేరు రమాదేవి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ ప్రచారంలో పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: నామినేషన్ ఖర్చుల కోసం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఆదివారం మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.2 గ్రామానికి చెందిన దిలీప్ మేస్త్రీ, అశోక్, బురుజాన్ మేస్త్రీలు రూ.5016లు, మరో నాయకుడు బికాస్ మండల్ రూ.1601 విరాళం ఇచ్చారు.

కౌటాల: బీఆర్ఎస్ సిర్పూర్ అభ్యర్థి కోనేరు కోనప్పను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కన్నేపల్లిలో ప్రచారం నిర్వహించారు.

బీజేపీలో భారీగా చేరికలు



బీజేపీలో చేరుతున్న నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న పాల్వాయి రాజ్యలక్ష్మి

దహెగాం: రాష్ట్రంలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని సిర్పూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని హత్తిని, కుంచవెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన హత్తిని ఉపసర్పంచ్ కోండ్ర రాజాగౌడ్, కుంచవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దామోదర్‌గౌడ్, గంగాధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పసుల భారతి -భీమయ్యల ఆధ్వర్యంలో భారీగా బీజేపీలో పలువురు చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, పార్టీ కన్వీనర్ వీరభద్రచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిగౌడ్, కోండ్ర ప్రభాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేయాలని ప్రచారం

కాగజ్‌నగర్‌టౌన్: పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబును గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి కోరారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

బెజ్జూర్: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వారసంతలో బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా ప్రచారం చేశారు. నాయకులు ఎన్నికల ప్రచార రథాలతో పాటు డప్పు వాయిద్యాలతో తమ పార్టీ కార్యాలయాల నుంచి వారసంతకు చేరుకున్నారు. అక్కడ ప్రచార రథాలను నిలిపి బీఆర్ఎస్ కార్యకర్తలు, బీఎస్పీ కార్యకర్తలు వేర్వేరుగా నృత్యాలు చేశారు. ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సాధిక్ పాష ఆధ్వర్యంలో ఎస్సై విక్రమ్ బందోబస్తు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఎస్పీ రాష్ట్ర ఎన్నికల జాయినింగ్ కమిటీ ఇన్‌చార్జి అర్షద్ హుస్సేన్, సర్పంచ్ అన్వార్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, వెంకన్న, బషారత్ ఖాన్, నాహిర్, సతీష్, మహేష్, నరేందర్, సకారాం, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు

బీఎస్పీ నాయకుల ప్రచారం

కౌటాల: సిర్పూర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే సిర్పూర్ అభివృద్ధి సాధ్యమవుతుందని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కోయగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేసి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపునకు అందరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్, విశ్వనాథ్, శంకరయ్య, నవీన్, చింటు, విజయ్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

భీం అడుగుజాడల్లో నడవాలి

నేరడిగొండ: కుమురం భీం అడుగుజాడల్లో నడవాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేశ్ అన్నారు. భీం 83వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో రాయిసెంటర్ సార్‌మేడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీం విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోథ్ డివిజన్ అధ్యక్షుడు తొడసం శంకర్, మండల అధ్యక్షుడు జుగ్నక్ సాంబన్న, ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగులు సోయం గంగాధర్, జలపత్, కోట్నాక్ కోటేష్, మండాడి కృష్ణ, భీంరావు, నగేశ్, పెంట వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా కుమురం భీం వర్ధంతి

బేల: మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆదివా రం కుమురం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మెస్రం తిర్పక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సిడాం నందకుమార్, ఉపాధ్యక్షుడు నైతం సీతరాం, కొరంగే జంగ్‌షా, పెందుర్ రాందాస్, కాత్లే భగవాన్ పాల్గొన్నారు.

నేతకానీలు ఐక్యంగా పోరాడాలి

జన్నారం: నేతకానీ కులస్తులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని నేతకానీ సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం శేఖర్, ప్రభుదాస్ అన్నారు. మండలకేంద్రంలో సంఘ నాయకుల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. నేతకానీ కులస్తులకు ప్రాధాన్యం ఇచ్చిన పార్టీలకే మద్దతు తెలుపాలని నిర్ణయించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నామినేట్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సంఘ నాయకులు రాజేశ్వర్, ప్రసాద్‌నేత, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ డివిజన్ హెచ్ఎమ్మెస్ బ్రాంచ్ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నా రు. ఆ యూనియన్ కార్యాలయం వద్ద జరి గిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూ నియన్ అధ్యక్షుడు రియాజ్‌అహ్మద్ హాజరయ్యారు.